క్లుప్తంగా

ఎంజీఎంకు తరలింపు



వాజేడు: మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల శ్రీకాంత్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. అతడిని డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ కోరం క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు శనివారం ఏటూరు నాగరం ఐటీడీఏ అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఎంజీఎంకు వైద్యం నిమిత్తం తరలించారు. బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల శ్రీకాంత్‌కు కడుపులో రాళ్లతో పాటు శరీరం నుంచి రక్తం చుక్కలు పడుతున్నాయి. వైద్యానికి డబ్బులు లేక పోవడంతో ఆరోగ్యం క్షీణిస్తుంది. శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితిని అతని బంధువులు వెంకటాపురం(కె) జెడ్పీటీసీ పాయం రమణకు తెలిపారు. స్పందించిన ఆమె రూ.1500 ఆర్థిక సాయం చేయడంతో పాటు విషయాన్ని డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ దృష్టికి తీసుకువెళ్లింది. స్పందించిన ఆయన మెరుగైన వైద్యం నిమిత్తం ఎంజీఎంకు తరలించేలా వాజేడు వైద్యాధికారి మహేందర్, కోటిరెడ్డిల ద్వారా ఏర్పాట్లను చేసి పంపించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



వెంకటాపురం(కె): రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఉప్పేడు గ్రామానికి చెందిన దాశిపల్లి వెంకన్న అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై మండల కేంద్రానికి వచ్చి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో అంబేడ్కర్ సెంటర్‌లోని మూల మలుపు వద్ద డీసీఎం వ్యాన్ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో వెంకన్నకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన గ్రామస్తులు ఆటోలో వెంకన్నను చికిత్స నిమిత్తం మండలకేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

చర్య తీసుకోవాలని వినతి

భూపాలపల్లి అర్బన్: బీజేపీ ఎంపీ భూషణ్‌శరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని భారత జాతీయ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏఓ మహేష్‌బాబుకు వేయి మహిళల సంతకాలతో కుడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా కార్యదర్శి కోరిమి సుగుణ మాట్లాడుతూ.. మహిళా రేజర్లపై లైంగిక వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. నెల రోజుల నుంచి మహిళా రేజర్లు క్రీడాకారులు ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వనిత, లావణ్య, సంధ్య, రజిత, చోటు, షాజియా పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఐకేపీ సెంటర్లకు చెందిన మహిళలు రోజు వారిగా ధర్నా చేసి శనివారం సాయంత్రం ఇళ్లకు ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో లారీ ఆటోను ఢీకొట్టింది. ఆటో కొంత మేరా డ్యామేజీ అయిన వారికి ఏలాంటి ప్రమాదం జరగక పోవడంలో ప్రమాదం తప్పింది.

కుక్కల బెడద నివారించాలి



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కుక్కల బెడదను నివారించాలని కార్యదర్శి సత్యనారాయణకు లేతకరి రాజబాపు శనివారం వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్, వరంగల్ ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎర్రికుక్కలు గ్రామంలో స్వైర విహారం చేస్తున్నాయని వినతిపత్రలో వివరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మహాముత్తారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జ్ సాంబం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ములుగు: మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరిచాలని ఎంపీపీ గంద్రకోట శ్రీదేవీసుధీర్‌యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సమావేశానికి అధికారులు హాజరుకాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం విషయంలో వారం రోజుల ముందే సమాచారం అందించినా అధికారులు ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం తరుపున అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. గ్రామ పంచాయతీల స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సత్వరంగా పరిష్కరించుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా అన్ని గ్రామాలకు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా మిషన్ భగీరథ నీరు అందడంలేదనే ఫిర్యాదులు అందితే ఊరుకునేది లేదని మండిపడ్డారు. సమావేశంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి, ఎంపీడీఓ ఇక్బాల్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

రక్తదానం మరొకరికి ప్రాణదానం



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు: రక్తదానం మరొకరికి ప్రాణదానం అని ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి సీతక్క పరిశీలించి మాట్లాడారు. ఎలాంటి ప్రమాదాలు జరిగినా రక్తం అనేది అనివార్యం అన్నారు. వీలు ఉన్నప్పుడు కార్యకర్తలు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన 80 మంది కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను సూచించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

వెంకటాపురం(కె): ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని కమెండెంట్ విజయ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలో సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ నేచర్ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ర్యాలీని నిర్వహించగా విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు ఆరోగ్యంతో కలిగే ప్రాముఖ్యతను వివరించారు. ఎస్సై తిరుపతి రావు , గ్రామస్తులు, సీఆర్‌పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి



మాట్లాడుతున్న సీడీపీఓ ముత్తమ్మ

వెంకటాపురం(కె): ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సీడీపీఓ ముత్తమ్మ అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టలపై శనివారం మండల పరిధిలోని ఆలుబాక అంగన్‌వాడీ కేంద్రంలో మిషన్‌లైఫ్ పోగ్రాంలో బాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. గ్రామస్తులకు నీటి సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు, ఔషద మొక్కల ఉపయోగంపై వివరించారు. ప్లాస్టిక్ ను వినియోగించడం వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్ గంప బేబి తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న సర్పంచ్ సత్యవతి

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బీసీ మల్లిగూడెం గ్రామానికి చెందిన రాయవరపు సురేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో సురేష్ స్నేహితులు, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో శనివారం పదకొండు వేల రూపాయల ఆర్థిక సాయంగా సర్పంచ్ అట్టం సత్యవతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ అధికారి దేవయ్య, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాష్, కొప్పుల వినోద్, బట్టి విజయ్, సతీస్, జగదీష్, శ్రీను ఉన్నారు.

ఉపాధిహామీ పనులపై సమావేశం

మహాముత్తారం: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఈజీఎస్ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిసెంట్లతో శనివారం సమావేశం నిర్వహించారు. కూలీల మొబిలైజేషన్ మరియు వేజ్‌రేట్ల మెరుగుదల, కూలీల డబ్బుల చెల్లింపు, అమృత్ సరోవర్ పనులపై పురోగతి తదితర అంశాలపై చర్చించారు. ఎంపీఓ శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఉన్నారు.



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

పోగొట్టుకున్న మొబైల్ అందజేత

కన్నాయిగూడెం: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న స్వామిరెడ్డి మొబైల్ ఏటూరునాగారం నుంచి కన్నాయిగూడెం వస్తున్న క్రమంలో పోయింది. అతను వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సై సురేష్ విచారణ చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను పట్టుకోని స్వామిరెడ్డికి శనివారం పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో కలిసి అందజేశారు. సీఈఐఆర్ ఆధునిక పరిజ్ఞానంతో పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సివిల్‌హెడ్ కానిస్టేబుల్ నసీర్, వేణు, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ విపిన్‌దాస్, ఏఎస్ఐ రాఘవేంద్ర పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ములుగు రూరల్: పరామర్శిస్తున్న తస్లీమా



ఏటూరునాగారంలో..

ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన మారపాక లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ శనివారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేశారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఉన్నారు.

ఏటూరునాగారం: ఏటూరునాగారం ఐటీడీఏలో డీఎస్ఓగా పనిచేస్తున్న లాల్‌నాయక్ తల్లిదండ్రులు వారం రోజుల వ్యవధిలో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాంనాయక్, టీబ్ల్యూటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పాదెం కృష్ణప్రసాద్, జీసీసీ ఏటూరు నాగారం డైరెక్టర్ పులుసం పురుషోత్తం, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ శనివారం పరామర్శించారు.

నింగి నేల మధురం



వెంకటాపురం(ఎం): మండలంలో శనివారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలుల బీభత్సం అనంతరం నింగి నేల మధురంగా దర్శనమిచ్చింది. వర్షం కురిసిన అనంతరం సూర్యస్తమయం అవుతుంటే వెంకటాపురం రామప్ప రోడ్ లో ఈ దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్ మనిపించింది.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

టేకుమట్ల(రేగొండ): ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మిరవి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు అందకపోవడంతో ఆర్‌డబ్ల్యూస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణకు చేపట్టిన కటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. రేగొండ మండలంలోని జూబ్లీనగర్, గాంధీనగర్, తిరుమలగిరి గ్రామాలు అడవికి సమీపంలో ఉన్నాయి కావున వేసవిలో అటవీకి నిప్పు అంటుకునే ప్రమాదం ఉంది కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఇటీవల కురిసిన అకా వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు, తహసీల్దార్ షరీఫ్‌మొహినొద్దీన్, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రాంప్రసాద్‌రావు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



చిట్యాల: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

చిట్యాల: ఆరుగాలం కష్టపడి పండించిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వరికోల్‌పల్లి, కుమ్మరి పల్లి గ్రామాలలోని 112 మంది రైతులకు రూ.8లక్షల 37వేల విలువ గల చెక్కులను స్వయంగా వారి గ్రామాలకు వెళ్లి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద, చిట్యాల, టేకుమట్ల జెడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి , మండల నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న శోభ రఘుపతిరావు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలం గుడాడ్‌పల్లి గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.38 లక్షల 40వేలు మంజూరు అయినట్లు తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని సూచించారు. ఆలయాని నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సర్పంచ్ ఉడత లక్ష్మిబలయ్య, ఉప సర్పంచ్ తడుపునూరి స్వప్న వెంకటేష్ పాల్గొన్నారు.

తరుగు పేరుతో నిలువు దోపిడీ



ధాన్యాన్ని పరిశీలిస్తున్న జవహర్‌లాల్

వెంకటాపురం(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ అన్నారు. శనివారం మండలంలోని కేశవాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని చెప్పి ప్రభుత్వం మోసం చేస్తోందని, క్షేత్రస్థాయిలో మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రైతన్నలు ధాన్యాన్ని నిలువ చేసుకునేందుకు లక్షల రూపాయలు వెచ్చించి గోదాములు నిర్మించినా వాటిని వినియోగంలోకి తీసుకురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల సురేష్, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు పెరుక ధర్మయ్య, కోశాధికారి పైడాకుల మల్లేష్, బూత్ అధ్యక్షుడు తిరుపతి, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ రవి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, సోషల్ మీడియా ఇన్చార్జి ఫణీశ్వర్ రెడ్డి, రైతులు జంబుల నరసయ్య, శ్రావణ్, తీగల బాబురావు, ఇట్టవేణి రాయమల్లు, పెరుక కాంతారావు, భాషవేని పెద్ద స్వామి, తొగరి సాంబయ్య, పల్లేవేని రవి, రాజు, అజయ్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

వెంకటాపురం(ఎం): మండలంలోని నల్లగుంట గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ.. ధాన్యం కటింగ్ పేరుతో మిల్లర్లు రైతులను ఉద్దేశపూర్వకంగానే ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. లేనిపక్షంలో కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకడుగు వేసేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల సుచరిత శ్రీధర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సాదా రమేష్, ఎంపీటీసీ జనగాం రవీందర్, ఐకేపీ సిబ్బంది, వీఓ లీడర్లు రైతులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

గ్రామాల్లో అధికారుల పర్యటన



గౌరారం తూమును పరిశీలిస్తున్న అప్పయ్య

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని పలు గ్రామాల్లో డీఎంహెచ్‌ఓ, మండల స్పెషలాఫీసర్ అలెం అప్పయ్య శనివారం పర్యటించారు. నర్సాపూర్ లోని గౌరారం చెరువు చెక్‌డ్యాంను, షటర్లను ఇరిగేషన్ డీఈ సదానందంతో కలిసి ఆయన పరిశీలించారు. చెక్‌డ్యాం నిర్మాణంతోపాటు తూము మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ నరిసింహాస్వామి అధికారులను కోరారు. మరమ్మతులు చేపడితే రైతుల వ్యవసాయ పంటలకు సాగు నీరందుతుందన్నారు. అనంతరం అంకంపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు, అవుట్ రిజిస్ట్రేషన్ జీపీసీ తనిఖీ చేశారు. రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వీరాపూర్ గ్రామంలో లక్ష్మీనారాయణ, పెరుమాండ్లకుంటలను, బీరెల్లిలోని కొత్త కుంటలను పరిశీలించారు. మరమ్మతుల పనుల కోసం కలెక్టర్ నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. ఆయన ఎంపీఓ శ్రీధర్, సర్పంచులు నరిసింహాస్వామి, జాజ చంద్రం ఉన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధం

మంగపేట: మండలంలోని బోరునర్సాపురంలో ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధమైన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుంటూరు కాంతారావు అనే(పాలవ్యాపారి) రైతు పశువుల మేతకోసం సుమారు 20 ఎకరాల గడ్డివామి పెట్టుకున్నాడు. సాయంత్రం ఆకస్మాత్తుగా గడ్డివాము కాలుతూ కనిపించడంతో ఇరుగు పొరుగువారి సాయంతో ఇంట్లోని కరెంటు మోటారుతో నీటిని పట్టి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ మంటలు తీవ్రం కావడంతో వెంటనే ములుగు అగ్నిప్రమాద కేంద్రానికి ఫోన్‌చేసి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక కేంద్రం అధికారులు ఫైరింజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసిన గడ్డివామి కాలిపోయింది. సుమారు రూ.లక్ష వరకు నష్టం జరగిందని పశువులకు మేత లేకుండా కరువయిందని బాధితుడు కాంతారావు వాపోయాడు.



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు

మహదేవపూర్: చట్టవ్యతిరేక చర్యలు పాల్పడే మావోయిస్టులకు ఎవరైనా సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని కుదురుపల్లిలో శనివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. గ్రామాల్లో సోదాలు చేసి ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



మహదేవపూర్: మాట్లాడుతున్న ఎస్సై

చెడు వ్యసనాలకు బానిసలవ్వొద్దు

కాటారం: యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్సై-2 థామస్‌రెడ్డి సూచించారు. మండలంలోని దేవరాంపల్లి, గంగారం క్రాస్ వద్ద శనివారం పోలీస్ కమ్యూనిటింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామాల్లో అసాంఘీక కార్యక్రమాలు, అసాంఘీక శక్తులకు చోటువ్వొద్దని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్, సైబర్ క్రైంలకు దూరంగా ఉండాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.